ప్రజాజ్యోతి కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

పెద్దపల్లి జిల్లా : జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం సాయికృష్ణ థియేటర్ ఎదురుగా భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 7-11-2025


## ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ
# విధులు సమర్ధవంతంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

6



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్-06:- ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా సాధించాలి

- -13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- - భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి
- - రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం
- - మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి
- - పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదుసింగరేణి సీఎండీ బలరాం


7 లో..




# శాతవాహన రెండవ స్నాతకోత్సవానికి గవర్నర్ రాక

- అట్టహాసంగా శాతవాహన రెండవ స్నాతకోత్సవానికి వేడుకలు
- పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య స్నాతకోత్సవం

5 లో..




కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6( ప్రజాజ్యోతి): కరీంనగర్ లో ని శాతవాహన విశ్వవిద్యాలయం రెండవస్నాతకోత్సవానికి ముస్తాబయింది. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ సారథ్యంలో ఘనంగా నిర్వహించడానికి విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో సిద్ధమవుతోంది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ, కీలక ఉపన్యాసం ఇవ్వడానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి జె రావు లు ఈ స్నాతకోత్సవా నికి హాజరవుతున్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 161 మందికి బంగారు పథకాలు, అలాగే 25 మందికి పరిశోధనలలో ప్రతిభ కనపరిచినందుకు పిహెచ్డి పట్టాలు బహుకరించనున్నారు. ఇందుకోసం దాదాపు 24 మంది ప్రముఖులు, కొన్ని ట్రస్టులు బహుకరించిన బంగారు పతకాలను ప్రధానం చేయనున్నారు. ఆగస్టులో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ అమెరికా పర్యటనకై వెళ్లి అక్కడ తెలంగాణ మేధావులను కలిసి విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయడానికి నిధులను మౌలిక సదుపాయాల కొరకు అత్యుత్తమ లేబరేటరీ పరికరాల కొరకు సమకూర్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సులలో అధ్యాపకులకు, విద్యార్థులకు ముఖ జీవమాపనము (ఫేసియల్ బయోమెట్రిక్ ) ను అమలు చేస్తున్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వాహనదారుల బాధ్యత

**-ఓవర్ లోడ్ తో వాహనాలు నడపవద్దు- నియమ, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**-వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి -హెవీ వెహికిల్ అసోసియేషన్ సభ్యులకు ఏఎస్పీ దిశానిర్దేశం**

**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలు నివారించాలని వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెహికిల్స్ అసోసియేషన్ సభ్యులతో గురువారంసమావేశం నిర్వహించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగాఅదనపుఎస్పీశేషాద్రినిరెడ్డి మాట్లాడుతూనిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం, కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే క్రమంలో సరైన విశ్రాంతి తీసుకోవాలని, దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చునిఅన్నారు. ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలనీ, పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని, మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ




నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగాహెచ్చరించారు. ప్రతివాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు. ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రతనియమాలనుపాటించాలన్రప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు తిప్పాపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్ఐ లు రామ్మోహన్, రాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులు అరెస్ట్




**ముస్తాబాద్: నవంబర్ 6( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం లో గురువారం రోజున మండల ఎస్సై సిహెచ్ గణేష్ తన సిబ్బందితో బంధనకల్ గ్రామ శివారులో తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ ఎక్సెల్ బండ్లపై అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు పర్వతం శ్రీను తండ్రి రాజయ్య సం"35 గ్రామం దుబ్బాక బాలసంతా నూనె సాయికుమార్ తండ్రి యాదగిరి 23 సం" అని తెలిపారు పాత ఇనుప సామాన్లు కొని అమ్మడం వలన వచ్చిన డబ్బులు వారి కుటుంబ పోషణకు మరియు వారి జల్సాలకు సరిపోవటం లేదని ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని వారు ఎలక్ట్రికల్ మోటార్లు కరెంటు వైర్లను రాత్రి సమయంలో దొంగలించి అమ్ముకోవాలని నిర్ణయించుకొని ఇట్టి విషయాన్ని వారికి తెలిసిన బడే అనిల్ తండ్రి ఆంజనేయులు గ్రామం సంగుపల్లి, గజ్వేల్ మరియు మోతె సాయిలు తండ్రి ఎల్లయ్య గ్రామం సరుకుల అని వారితో చెప్పగా వారు కూడా దొంగతనం చేయుటకు ఒప్పుకున్నారు వీరు నలుగురు కలిసి 2 తేదీన తెర్లుమద్ది శివారులోని అర్జున్ స్టోన్ క్రషర్ లో దొంగతనంగా ప్రవేశించి 3 సెల్ ఫోన్లు ఎత్తుకు వెళ్లారని అదే రోజు ముస్తాబాద్ శివారులోని శ్రీ తిరుమల రైస్ మిల్ నందు 4 కరెంట్ మోటర్లు ఎత్తికి వెళ్లారు ఆ తరువాత మరల తేదీ 21 10 2025 రోజున తెర్లమద్ది లోని అర్జున్ స్టోన్ క్రషర్ లోకి ప్రవేశించి రాత్రి సమయంలో 7 టిప్పర్ బ్యాటరీలు, 1 ట్రాక్టర్ బ్యాటరీ, స్టోన్ కట్టర్ సీజన్ 2, బీటీ లింక్ చైన్లు 2 మరియు ఇతర ఐరన్ సామాన్లు ఎత్తుకెళ్లినారు అని వీటితో పాటుగా ముస్తాబాద్, పోతుగల్, మద్దికుంట, చీకోడ్, మొర్రాపూర్ ఇంకా చాలా గ్రామాలలో వ్యవసాయ బావుల వద్ద గల కరెంటు మోటార్లను ఎత్తుకెళ్లినారని ఎత్తుకెళ్లిన వస్తువులను అమ్మట గురించి తీసుకపోవుటకు పర్వతం శీను బాలసంత నూనె సాయికుమార్ అనువారు వారి యొక్క టీవీఎస్ ఎక్సెల్ బండ్ల మీద బంధనకల్ కు రాగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి దొంగలించిన 2 సెల్ ఫోన్లు, 7 టిప్పర్ బ్యాటరీలు, 1 ట్రాక్టర్ బ్యాటరీ, 2 స్టోన్ కట్టర్ సీజల్, 2 బిటి లింకు చైన్లు, 6 కరెంటు మోటార్లు మొత్తం రికవరీ చేసిన సొత్తు విలువ అందాదుగా 4,07,000 రూపాయల విలువ ఉంటుందని సిరిసిల్ల డిఎస్పి కె చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు దొంగతనం చేదించినందుకు గాను ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ ని కానిస్టేబుల్ సిహెచ్ రాజశేఖర్, టి నరేష్, ఎండి కాసింలను డిఎస్పి అభినందించారు మిగతా నేరస్తులు పరారీలో ఉన్నారని పత్రికా ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్యం దినోత్సవము

**బోయినపల్లి నవంబర్ 6 ప్రజా జ్యోతిః** మండలం తడగొండ గ్రామంలో



గురువారం ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ ట్రాక్టర్ యాజమాన్యం దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 6న జరుపుకుంటారు. ఈ దినోత్సవం వేడుకల వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ యజమానులైన రైతుల కృషిని, ప్రాముఖ్యతను గుర్తించడం. ట్రాక్టర్లు కేవలం వ్యవసాయానికే కాకుండా, ఫ్రంట్‌బ్లేడ్, వరికోత మిషన్లు వంటి వాటితో వేలాది మందికి ఉపాధిని కల్పిస్తున్న విషయాన్ని హైలైట్ చేయడం. ట్రాక్టర్ల రాకతో వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధిని స్మరించుకోవడం చాలా గ్రామాల్లో, ట్రాక్టర్ యజమానులు డీజే సౌండ్‌లతో భారీ ఊరేగింపులు వంటి కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రెండ్ల గంగరాజు, ఉపాధ్యక్షులు గోగురి తిరుపతిరెడ్డి,చెపురి లచ్చయ్య,విలసాగర్ వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజు, క్యాషియర్ చేపూరి మహేష్ ,కార్యవర్గ సభ్యులు గోదల మనోహర్ ,మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,గుడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మక్క రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

**-ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కల కొనుగోలుకు అనుమతి**

**-చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్**



**చొప్పదండి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** మక్క రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరు మహేష్ గురువారం తెలిపారు. ఇప్పటివరకు ఎకరానికి 18 క్వింటాళ్ల వరకే మక్కలను కొనుగోలు చేస్తుండగా, ఇప్పుడు ప్రభుత్వం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చిందని ఆయన చెప్పారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు పరిమితి పెంచినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 125 కొనుగోలు కేంద్రాల ద్వారా 23,131 టన్నుల మక్కలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. మక్కల మార్కెట్ ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి రూ.2400 కోట్ల వరకు వ్యయం చేస్తూ రైతులను ఆదుకుంటోందని తెలిపారు. కేంద్రం కొనుగోలు చేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల మద్దతుగా నిలబడిందని చైర్మన్ వివరించారు. "రైతు చెమట వృథా కాకూడదు అన్న ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇప్పుడు ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేయడం వల్ల రైతులకు నిజమైన ఊరటనందుతుంది" అని చైర్మన్ చెప్పారు. మొక్కల కొనుగోలు పరిమితి పెంచడానికి కృషిచేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా భారీ వాహనాలు నడపాలి

**-అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి - నిబంధనలకు విరుద్ధంగా చెత్త తరలిస్తున్న టిప్పర్ సీజ్**




**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్ లో గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్ లో చెత్త తరలిస్తూ, ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న టిప్పర్ ను సీజ్ చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూభారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్, కంకర తరలించే సందర్భాల్లో ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల భద్రతపై పోలీస్ శాఖ కృషి చేస్తుందని భరోసా కల్పించారు.

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం న్యాయపోరాటం చేయాలి

**-రిజర్వేషన్ల అమల్లో జాప్యంపై బీసీ నేతల నిరసన- రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం**



**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో గురువారం బీసీ సాధికారిత సంఘం నాయకులు42 శాతం బీసీ రిజర్వేషన్ల అమల్లో జరుగుచున్న జాప్యాన్ని నిరసిస్తూ, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీసీ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని, జనాభా దామాషాన బీసీ హక్కులు, ఆత్మగౌరవం,వాటా,కోటాసాధనకైపోరాటంచేస్తుందన్నారు.కోర్టుల తీర్పులు ఎలా ఉన్నా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్ధంగా బీసీలకు 42 శాతంతో ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసిన జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించడం జరిగిందన్నారు. హైకోర్టు జీవో 9 చెల్లదని, జీవో 9తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదంటూ హైకోర్టు తీర్పు ఇవ్వడం, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని, ఎన్నికలు జరుపుటకు తేదీలను ప్రకటించాలని కోరుతూ, మళ్ళీ విచారణ ఈ నెల 24 కు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.కోర్టుల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా, శాస్త్రీయంగా, పారదర్శకంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ, స్థానిక ఎన్నికలు జరపాలని కోరారు.అంతవరకుఎన్నికలుజరుపకకోర్టులతో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని, పాత రిజర్వేషన్లతో, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపవద్దని ప్రభుత్వానికి విన్నవించారు.ఈ పోరాటానికి అన్ని వర్గాలవారు, అన్ని మతాలవారు,రాజకీయాలకు అతీతంగా నేతలు, అఖిలపక్ష పార్టీలు,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు,కోర్టులు మద్దతు తెలపాలని బీసీ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా బీసీ జేఏసీ నేతలు కడారి రాములు, ఇల్లందుల వెంకటేష్, పిన్నింటి హన్మాండ్లు, ఉయ్యాల భూమయ్య, చేను జలపతి, సిహెచ్ రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్, మల్లారం దేవయ్య, మొగిలోజు సత్యం,కుంభం రవీందర్,కత్రోజు జ్ఞానేశ్వర్,బుర్ర దశరథగౌడ్, నాగరాజు ,శ్రీరాముల నర్సయ్య,ముద్రకోల లింబాద్రి,ముద్రకోల గణేష్,మల్లారం జీ.లక్ష్మి నారాయణ,మోత్కుపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతకు ' చల్మెడ' పరామర్శ



**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హింగే కుమార్ నుబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడలక్ష్మీనరసింహారావునుగురువారంపరామర్శించారు. ఈ సందర్భంగా హింగే కుమార్ తండ్రి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి స్వగ్రామమైన ఆరెపల్లి గ్రామంలో ద్వాదశ దినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, సీనియర్ నాయకులు నీలం శేఖర్, నరాల దేవేందర్, భాస్కర్ రావు, రాకేష్, నరేష్ పటేల్, కట్ట తిరుపతి, ఆరెపల్లి గ్రామస్తులు, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం



**ధర్మారం,నవంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం కటికనపెల్లి, కొత్తూరు గ్రామాలలో మహిళా సంఘంల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను గురువారం రోజున ఏఎంసి చైర్మన్ రూప్ల నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్,ఏఎంసీ డైరెక్టర్గంధంమహిపాల్,కటికనపల్లిమాజీ ఉపసర్పంచ్ గంగారెడ్డి,ఏపీఎం దమ్మాల పోశం,సిసి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు కాంపల్లి పోశయ్య,చొప్పదండి మల్లేశం,మల్లయ్య రైతులు, హమాలి సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గడపగడపకు ప్రచారం

**బికాంగ్రెస్ పార్టీ తో అభివృద్ధి సాధ్యం**



**ముస్తాబాద్: నవంబర్ 6( ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలోజూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పట్టణ నాయకులుకలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**అపరిచితుల ఫోన్స్, ఓటీపీలు ఇతరులకు తెలియనివ్వకూడదు**

**ఎస్సై ఎన్. రవికుమార్**




**ముత్తారం నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** మండలంలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా ఎన్. రవికుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, తన సిబ్బంది తో గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్, దర్యాపూర్ లోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు కేశనపల్లి గ్రామ సెంటర్లో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై న ముందస్తు జాగ్రత్తతో అవగాహన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫోన్ ఓటిపి, లింక్ పై క్లిక్ చేస్తే డబ్బులు వస్తవి అని, లోన్ వస్తుంది అని, ఉద్యోగాలు అని అనేకరకాలుగా ఫోన్ చేసి చెప్పడం లాంటి జరుగుతన్నవి వాటి పై విద్యార్థులకు అవగాహన ఉండాలని, అనవసరంగా అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దు అనవసరమైన లింక్ పై క్లిక్ చెయ్యవద్దు తెలిపారు. ఫోన్ చేసి లోన్ కానీ, ఉద్యోగాలు ఇస్తామంటే నమ్మవద్దు అని విద్యార్తులకు, ప్రజలకు అవగాహనా కల్పించారు. ఎమర్జెన్సీ అవసరమైన ఎడల 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చెయ్యాలని అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుమంత్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రత్యూష, పాల్గొన్నారు.

# ఎర్రగడ్డలో ప్రచారం

# నవీన్ యాదవ్ విజయం ఖాయం

**బి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**ముస్తాబాద్: నవంబర్ 6 ( ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఇంటింటి గడపగడప నా ప్రచారంలో భాగంగా గురువారం నాడు ఎర్రగడ్డ.. లో ప్రచారంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్,కరీంనగర్ పార్లమెంట్ కో.కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు ఈసందర్భంగా మాట్లాడుతూప్రజలతో చర్చిస్తూ,ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతు ఇవ్వాలని కోరారు,కాంగ్రెస్ పార్టీ మాత్రమే జూబ్లీహిల్స్ అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు.మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి . నవీన్ యాదవ్ గెలిపియాలని ప్రజలను కోరారు..

# ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలి**

**-నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి**

**-లబ్ధిదారులకు ఆసక్తి లేని పక్షంలో ఇండ్లు రద్దు చేయాలి**

**-మంథని నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-06:** ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని నియోజకవర్గంలో మంథని ముత్తారం రామగిరి కమాన్పూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మన జిల్లాలో ఉన్న 4 మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన 45 రోజులలో నిర్మాణ పనులు ప్రారంభించిన పక్షంలో సదరు ఇండ్లను రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల నుంచి ఆ ఇండ్లు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేసి లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ



కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాన్ షాప్,లాడ్జీ లలో పోలీసు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు

**గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తప్పవు టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 6 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాపులు, లాడ్జీలలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారుఈ సందర్భంగా సి.ఐమాట్లాడుతూ జిల్లాలో గంజాయి లాంటి పదార్థాల నిర్ములానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,టాస్కోఫోర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో,పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్



ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహనకార్యక్రమాలునిర్వహించడంజరుగుతుందన్నారుజిల్లా లో గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# నవంబర్ 20 లోగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ -06 :** జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు -2025 కొరకు ఈనెల 20లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, హైదరాబాద్



లో జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం-2025 సందర్భంగా రాష్ట్రస్థాయి లో ఎంపికైన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారిక అవార్డును అందించడం జరుగుతుందని తెలిపారు. ఇతరవివరాలకు9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# జీన్నింగ్ మిల్స్ సమ్మె వాయిదా

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 6 (ప్రజా జ్యోతి ):** వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు, తెలంగాణ ప్రభుత్వం ఏపీసి, కార్యదర్శి సీసీఐ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సీసీఐ మరియు జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మధ్య జరిగిన చర్చల ఫలితంగా తేదీ 6, నవంబర్, 2025 నుండి ప్రారంభమవ్వాల్సిన జిన్నింగ్ మిల్స్ సమ్మెను వాయిదా వేశారు.అందువల్ల నేటి నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీసీఐ వారి పత్తి కొనుగోలు కేంద్రలుగా నోటిఫై చేసిన ( 5) జిన్నింగ్ మిల్లు లలో పత్తి కొనుగోలు కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.రైతు సోదరులు తమ పత్తిని సమీప మార్కెట్ యార్డులకు యధావిధిగా తీసుకురావాలని కోరారు.

# రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

**సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేస్తాం**

**కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 06 (ప్రజాజ్యోతి):** సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు, వసతులు, ధాన్యం తరలింపు తదితర అంశాలపై ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలోనికొనుగోలు కేంద్రాలు పరిశీలించాలని, ఏమైనా స్థానిక ఇబ్బందులు పరిష్కరించాలని, ఇంకా ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈరోజు వరకు జిల్లాలోని ఆయా కొనుగోలు కేంద్రాల్లో 37,050 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డిఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 7న వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**


**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి).నవంబర్ 6:** వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 9.45 నిమిషాలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/ స్థానిక సంస్థల/ ఎయిడెడ్/ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# శాతవాహన రెండవ స్నాతకోత్సవానికిగవర్నర్ రాక

**-అట్టహాసంగా శాతవాహన రెండవ స్నాతకోత్సవానికి వేడుకలు-పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య స్నాతకోత్సవం**




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6( ప్రజాజ్యోతి):** కరీంనగర్ లో ని శాతవాహన విశ్వవిద్యాలయం రెండవస్నాతకోత్సవానికి ముస్తాబయింది. ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ సారథ్యంలో ఘనంగా నిర్వహించడానికి విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో సిద్ధమవుతోంది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ, కీలక ఉపన్యాసం ఇవ్వడానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి జె రావు లు ఈ స్నాతకోత్సవా నికి హాజరవుతున్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 161 మందికి బంగారు పథకాలు, అలాగే 25 మందికి పరిశోధనలలో ప్రతిభ కనపరిచినందుకు పిహెచ్డి పట్టాలు బహుకరించనున్నారు. ఇందుకోసం దాదాపు 24 మంది ప్రముఖులు, కొన్ని ట్రస్టులు బహుకరించిన బంగారు పతకాలను ప్రధానం చేయనున్నారు. ఆగస్టులో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ అమెరికా పర్యటనకై వెళ్లి అక్కడ తెలంగాణ మేధావులను కలిసి విశ్వవిద్యాలయాన్ని బలోపేతం చేయడానికి నిధులను మౌలిక సదుపాయాల కొరకు అత్యుత్తమ లేబరేటరీ పరికరాల కొరకు సమకూర్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయంలోని అన్ని కోర్సులలో అధ్యాపకులకు, విద్యార్థులకు ముఖ జీవమాపనము (ఫేసియల్ బయోమెట్రిక్ ) ను అమలు చేస్తున్నారు. విద్యార్థులకు అత్యున్నత సదుపాయాలలో భాగంగా డిజిటల్, స్మార్ట్ క్లాసులను ప్రతి విభాగానికి సమకూర్చారు. అన్ని కళాశాలలకు ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ కార్యాశాలల కొరకు ఆర్ట్స్ కళాశాలలో సెమినార్ హాలును పరిపాలనా భవనంలోని రెండవ అంతస్తులో మరియొక సెమినార్ హాల్ ను నవీనికరించడం జరిగింది. ఉపకులపతి ఉమేశ్ కుమార్ మాట్లాడుతూవిశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తూ కొత్త సంస్కరణలను చేపడుతూ ముందుకు వెళ్తున్నామని ఈ రెండవ స్నాతకోత్సవాన్ని కూడా అత్యంత భద్రత ఏర్పాట్లలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. స్నాతకోత్సవం 10 గంటల నుండి ఒంటి గంట ముప్పై నిమిషాల వరకు జరుగుతుందని ఎలాంటి అవరోధాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ తెలిపారు.



# పంచాయతీరాజ్ శాఖ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- తుది దశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వివిధ శాఖల పనులపై సమీక్ష సమావేశం**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 06 (ప్రజాజ్యోతి):** పంచాయతీ రాజ్ (పీఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో విద్యా శాఖ, పంచాయతీ, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ భవనాలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద జిల్లాలో మొదలు పెట్టిన పనులపై వివిధ శాఖల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో 49 అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరు కాగా, పలు భవనాలు పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను పూర్తి చేసి, పిల్లలను ఆకట్టుకునే రంగులు వేయాలని, నీటి వసతి మిషన్ భగీరథ ద్వారా కల్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల పనులను వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. భవిత కేంద్రాల భవనాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గడువు పెట్టి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 13 కేజీబీవీ ల్లో మంజూరు అయిన అదనపు తరగతి గదులు, మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చేయాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాకు మంజూరు అయిన పనులను వెంటనే మొదలు పెట్టి 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పీ హెచ్ సీ లు, సబ్ సెంటర్ల పనులను పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాలని సూచించారు. ఇంకా మొదలు పెట్టని పనులకు వెంటనే టెండర్లు చేయాలని, గడువులోగా పూర్తి చేయించి, ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పనులను పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, జీ సీ డీ ఓ పద్మజ, డీ పీ ఓ షర్ఫుద్దీన్, డీ డ బ్ల్యూ ఓ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల కాపరికి ఆర్థిక సహాయం

**సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి**



**కొనరావుపేట: నవంబర్.06(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో తిక్కల జగన్ కు చెందిన గొర్రె విద్యుత్ షాక్ తో మృతి చెందగా నష్ట పరిహారంగా సెస్ సంస్థ ద్వారా 7 వేల రూపాయల చెక్కును సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అందజేషారు. ఈ కార్యక్రమంలో చెప్పాల శంకర్ , నోముల లింగారెడ్డి, సెస్ ఏఈ దివ్య, అనీల్ పాల్గొన్నారు.

# వైద్యం ఖర్చులకోసం దిక్కుతోచని స్థితిలో కుటుంబీకులు

**వైద్య ఖర్చులు దాతలు కోసం ఎదురుచూపులు**



**ప్రజా జ్యోతి 6ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల గొట్టే కృష్ణయ్య తండ్రి భూమయ్య అనువారు.. నిరుపేద కుటుంబానికి చెందినవారు వారి కుటుంబానికి ఆర్థిక పరిస్థితి బాగోలేక పోవడం దీనితోడు వారి కుమారుడు గొట్టే కృష్ణయ్య వృత్తి పరంగా ఆటో డ్రైవర్గా జీవనం సాగించేవాడు ఈ క్రమంలో తనకు మెదడులో రక్తం గడ్డి కట్టి రక్త శ్రావణం ఆగిపోగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని అని కుటుంబీకులు తెలిపారు, ఆ వైద్యానికి 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలుపగా ఆ కుటుంబీకులు దిక్కులేని స్థితిలో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు తన దగ్గర వైద్యం కోసం చిల్లి గవ్వ కూడా లేవని కుటుంబీకులు ఆవేదన చెందుతున్నారు, వారికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని కుటుంబీకులు తెలిపారు, మా నాన్న ప్రాణాలు కాపాడాలని చేతులెత్తి వేడుకుంటూ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తోచిన సహాయం చేయగలరని వారి పిల్లలు వేడుకుంటున్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన నగర పాలక సంస్థ కమీషనర్



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6( ప్రజాజ్యోతి):** నగర పారిశుధ్య పనులను మెరుగ్గా చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ పారిశుధ్య అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం రోజు కరీంనగర్ పర్యటన నేపథ్యంలో నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ గురువారం రోజు పారిశుధ్య పనులతో పాటు గవర్నర్ రూట్ మ్యాప్ ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. కరీంనగర్ లో గవర్నర్ వెల్లే రూట్ మ్యాప్ ప్రకారం అధికారులతో కలిసి అలుగునూర్, ఎన్టీఆర్ జంక్షన్, బద్ధం ఎల్లరెడ్డి జంక్షన్, కామన్, వన్ టౌన్ జంక్షన్, బస్టాండ్ మీదుగా ప్రతిమ, గీతాభవన్ రాంనగర్, చింతకుంట జంక్షన్ నుండి శాతావాహాన యూనివర్సిటీ వరకు పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం కలెక్టరెట్ ఆవరణలో పారిశుధ్య పనులతో పాటు నూతనంగా నిర్మాణం చేసిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పారిశుధ్య పనులు, గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ... నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలన్నారు. రోడ్ల పై ఎక్కడ చెత్త కనబడకుండ పారిశుధ్య అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. రహాదారుల వెంబడి డివైడర్ల పక్కన ఇసుక రేనువులు రేకుండ శుభ్రం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, డీఈ శ్రీనివాస్ పారిశుధ్య ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్థవంతంగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**-ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), నవంబర్-06:-** ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేసి బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ వసతి గృహాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశించారు. ఫ్రీ పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని పాఠశాలలను సందర్శించి సంబంధిత హెడ్ మాస్టర్ మండల అధికారుల సంప్రదిస్తూ విద్యార్థులంతా తప్పనిసరిగా ఫ్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులంతా సమయ పాలన పాఠశాల విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోల్తా కొడుతున్న వరి ధాన్యం లోడ్ ట్రాక్టర్లు... డ్రైవరన్న జాగ్రత్త

**రేకొండ,ముల్కనూర్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ల బోల్తా త్రుటిలో తప్పిన పెనుప్రమాదం**



**చిగురుమామిడి నవంబర్ 06 ( ప్రజా జ్యోతి):** తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడచూసినారోడ్లపరిస్థితిఅధ్వానంగా తయారయింది. గ్రామాల్లో రైతులు పండించిన వరి పంటను ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలిస్తున్న తరుణంలో ట్రాక్టర్ల డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎక్కడ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ట్రాక్టర్ల డ్రైవర్లు మిల్లులకు వరి ధాన్యాన్ని తరలిస్తున్నారు. ఇటీవల మండలంలోని రేకొండ గ్రామంలో ని మత్తడి వద్ద వరి ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ప్రమాదవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. చిన్న మూల్కనూర్ గ్రామంలో వరి ధాన్యం లోడ్ చేసుకొని రోడ్ ఎక్కుతుండగా ట్రాక్టర్ డబ్బా ధాన్యం బస్తాలతో సహా బోల్తా కొట్టింది. రోడ్డుపై ఎవరు లేకపోవడంతో ఇక్కడ కూడా ప్రాణాపాయం తప్పిందని చెప్పవచ్చు. ఓగులాపూర్ గ్రామం నుండి వరి ధాన్యం లోడు వేసుకొని వస్తున్న ట్రాక్టర్ గాగిరెడ్డిపల్లె సంగోజుపేట చెరువు మత్తడి వద్ద కుప్పకూలింది. ఇలాంటి సంఘటనలతో ట్రాక్టర్ డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వరుస వర్షాలతో రోడ్లు దెబ్బతిని అక్కడక్కడ ట్రాక్టర్లు దిగబడడంతో పాటు, బోల్తా కొడుతున్నాయి. వరి ధాన్యం లోడుతో వెళ్లే ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రత్తగా వెళ్లాలని, వాహనాల రద్దీతో రోడ్డు దిగేముందు, కొనుగోలు సెంటర్ల వద్ద నుండి రోడ్లు ఎక్కే సమయంలో నిర్లక్ష్యం వహించకుండా చాలా జాగ్రత్తగా మిల్లులకుధాన్యాన్నితరలించాలనిప్రజలుకోరుతున్నారు. చిగురుమామిడి మండలం నుండి దాదాపు 25కిలోమీటర్ల దూరంలో మిల్లులను అలాట్మెంట్ చేయడంతో ప్రధాన రహదారులపై భద్రంగా వెళ్లి రావాలని రైతులు కోరుతున్నారు. ఇటీవల రేణికుంట సమీపంలో ఆర్టీసీ బస్సు వరి ధాన్యం లోడుతో వెళున్న టాక్టర్ ను ఢీ కొట్టిన ఘటన తెలిసిందే. చిన్న చిన్న నిర్లక్ష్యాలతో ప్రమాదాలకు కారణం కాకూడదని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# మండలంలో కొనసాగుతున్న నష్టపోయిన వరి పంటల సర్వే.



**చిగురుమామిడి నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల వరి పంటల సర్వే మండలంలోని 17గ్రామాల్లో కొనసాగుతుంది. మండలంలోని సుందరగిరి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని అంజలి సుందరగిరితోపాటు ఉల్లంపల్లి గ్రామంలో గురువారం నష్టపోయిన రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి రైతు భరోసా యాప్ ద్వారా జిపిఎస్ తో అనుసానందించబడిన ఫోటోల ద్వారా పంట నష్టాన్ని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరి పంటలు నష్టపోయిన రైతులు తమను సంప్రదించాలని,నష్టపోయిన పంటను పరిశీలించి ఆన్లైన్ లో నమోదు చేస్తామని చెప్పారు.

# మహిళల భద్రత పై విద్యార్థినులకు అవగాహన సదస్సు




**గంగాధర నవంబర్ 06(ప్రజా జ్యోతి):** గంగాధర మండల కేంద్రంలోని గర్ష కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థునీ లకు మహిళల భద్రత, షి టీమ్స్ గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగామహిళల పోలీసులు మాట్లాడుతూ...మహిళల భద్రత గురించి ప్రతి మహిళకు అవగాహన ఉండాలని, ఎవరైనా మహిళలు ఆకతాయిల వేధింపులు ఎదురుకుంటే షి టీమ్స్ కు ఫిర్యాదులు చేయాలని సూచించారు.

# ప్రతి వ్యక్తి సైబర్ మోసాలపై అవగాహన ఉండాలి

**మంథని ఎస్ఐ డేగా రమేష్**




**మంథని, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):** సాంకేతిక సంతరించుకున్న నేటి సమాజంలో అందరూ సైబర్ మోసాల పై అవగాహన కలిగి ఉండాలని మంథని ఎస్ఐ డేగా రమేష్ తెలిపారు. సైబర్ జగ్రూక్త దివాస్ సందర్భంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ ఆదేశం మేరకు మంథని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ అందరు సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏపీకే ఫైల్ ఓపెన్ చేయవద్దని, అపరిచిత ఫోన్ నెంబర్ల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. అపరిచిత వ్యక్తులు చేసే వీడియో కాల్స్ కి స్పందించవద్దని, ఎవరికి ఓటిపి లు చెప్పవద్దని, ఆన్లైన్ ఉద్యోగాల మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అధిక డబ్బులు వస్తాయని ఆశపడి మోసపోవద్దని, ఎలాంటి డిజిటల్ అరెస్టులు లేవని ఎవరు అలాంటి వాటిని నమ్మవద్దని, ఏదైనా సైబర్ మోసం జరిగినట్టు గ్రహిస్తే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### ఎస్సై రాహుల్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 6( ప్రజా జ్యోతి)**: వీర్నపల్లి మండలం బంజేరు గ్రామానికి చెందిన పారు పెల్లి లక్ష్మి ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తన భర్త పారుపెల్లి దేవరాజు మరియు కళ్యాణ్ ఇద్దరు తన కూతుర్ని హాస్టల్లో దింపి వస్తూ ఉండగా గొల్లపల్లి బస్టాండ్ వద్ద కు రాగానే ఆరు గంటల ప్రాంతంలో అతివేగంగా ద్విచక్ర వాహనం నడుపుకుంటూ జాగ్రత్తగా డివైడర్ బండిని ఢీకొట్టగా దేవరాజు కుడికాలు విరిగింది వెంటనే స్థానికులు మాకు ఫోన్ చేసి తెలుపగా మా బావ నరసయ్య హాస్పిటల్కు తరలించారు అనంతరము విరిగినది కాలుకు ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు . ఆ జాగ్రత్త నడిపి ఢీ కొట్టిన గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ చెందినది ఏదండి శ్రీనివాస్ రెడ్డి లైన్మెన్ ను అజాగ్రత్తగానడిపి నా భర్తను ఢీ కొట్టిన వారిపై కేసు నమోదు చేయాలని కేసు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేసి కేసు నమోదు చేసినట్టు పోలీస్ తెలిపారు.

## ఉరి వేసుకుని. యువకుడి. ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 5. (ప్రజా జ్యోతి)**:



కాల్వ శ్రీరాంపూర్. మద్యానికి. బానిసై .వద్దు .అని. కుటుంబీకులు .మందలించగా. తీవ్ర .మనస్థాపనకు .గురై. చీరతో .దూలానికి. ఉరివేసుకొని .ఆత్మహత్యకు. పాల్పడిన .సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గురువారం రోజున చోటుచేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల పతనం ప్రకారం యువకుడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి .కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .గంగారం. గ్రామానికి చెందిన నీరటిరాజు. 33 సంవత్సరాల యువకుడు. మద్యానికి .బానిసై పనులు సక్రమంగా చేసేటి వాడు కాదు. మద్యం తాగవద్దని. కుటుంబీకులు .మందలించగా. తీవ్ర మనస్థాపనకు .గురై. ఇంట్లో ఎవరు లేని సమయంలో .చీరతో దూరానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి .భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబీకులు .పోలీస్ స్టేషన్లో. ఫిర్యాదు చేయగా .కేసు నమోదు. చేసి శవాన్ని పోస్టార్టం .నిమిత్తం .ఆసుపత్రికి .తరలించినట్లు .పోలీసులు తెలిపారు.

## టీఎన్జీవో యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం

**కరీంనగర్ టౌన్, నవంబర్ 6( ప్రజాజ్యోతి)**:టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలోని టి ఎన్ జి ఓ భవనంలోజిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షన్ సమస్య, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆలస్యం, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు, 317 జీవో ప్రభావం వంటి అనేక కీలక అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం లక్ష్మణరావు జిల్లా కార్యవర్గ సమావేశ తీర్మాన ప్రతులను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి జిల్లా ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సందీప్ రావు సర్దార్ హర్మేందర్ సింగ్ హరికృష్ణకరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్రావు తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్ కార్యదర్శి నాగరాజు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మెర శ్రీనివాసరెడ్డి చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి గిరిధర్ రావు హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్ మరియు జిల్లా నాయకులు ఇరుమల్ల శారద రమేష్ గౌడ్ సునీత శంకర్ యాదవ్ ప్రసాద్ రెడ్డి అనిల్ కుమార్ మమ్మీత్ సింగ్ ఎవి .రాజేశ్వరరావు జలాలుద్దీన్ అక్బర్ గోవింద ప్రతి శ్రీనివాస్ భీమ్ రావు బల్బీర్ సింగ్ మల్క రాజేశ్వరరావు పవన్ కుమార్ నగేష్ గౌడ్ వెలిచాల శ్రీనివాసరావు సరిత విజయలక్ష్మి రాధాకృష్ణారెడ్డి కొండయ్య రాజమల్లయ్య హరిప్రియ సుస్మిత లవ కుమార్ సుధాకర్ రెడ్డి లత కరుణాకర్ అస్గర్ అలి కమలాకర్ శంషుద్దీన్ శ్రీనివాస్ నరసయ్య కోట రామస్వామి రాజు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలను ఓడించాలి

### -జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ నవంబర్ 6 ( ప్రజాజ్యోతి )**:



పట్టుకోసం పాకులాడుతున్న బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆ నియోజవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేటలో ఆయన పార్టీశ్రేణులతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక గెలుపు ద్వారా హైదరాబాద్ నగరంలో పట్టు సాధించేందుకే భారత రాష్ట్ర సమితితోపాటు భారతీయ జనతా పార్టీలు పాకులాడుతున్నాయని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించడం ద్వారా ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. రెండు పర్యాయాలు ఈ నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిందేమీ లేదని, అలాగే బీజేపీ వల్ల అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. బీజేపీ,బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాలను నమ్మొద్దని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్నమనేని నర్సింగరావు, శంకరపట్నం అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్,గన్నేరువరం,శంకరపట్నం మండలాల పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి, నాంపెల్లి తిరుపతి, కోరం రాజిరెడ్డి, ఎం సదానందం,ఎగ్గని రమేశ్, వెంగళ శ్రీనివాస్, సంతోష్, వెంకటేశం, చింతం కుమార్, మల్లేశం, ఆడెపు అజయ్, మహేందర్ రెడ్డి, షారుఖ్, ఇసామొద్దీన్, రాజయ్య, దశరథం, మహేశ్, సాంబయ్య, మాతంగి అనిల్,బుర్ర తిరుపతి గౌడ్,చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఉదయ్, మాంకాళి మల్లికార్జున్, సంగు వేణు, నందికొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా సాధించాలి

**-13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి-భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి**

**-రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం-మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి**

**-పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదుసింగరేణి సీఎండీ బలరాం**




**గోదావరిఖని , నవంబర్ 6(ప్రజా జ్యోతి) :** ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్థ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని,ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ లుపునిచ్చారు.గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు,వివిధ కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.ఏరియాల వారీగా ఉత్పత్తి,రవాణా వంటి అంశాలను ఈ సమావేశంలో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని విజ్ఞప్తి చేశారు.రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని ఆదేశించారు.రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం సమష్టిగా పనిచేయాలని సూచించారు.సింగరేణి వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారమైన బొగ్గు ఉత్పత్తి పై శ్రద్ధ పెట్టాలన్నారు.మైనింగ్ తో పాటు పర్సనల్,రక్షణ వంటి డిపార్ట్మెంట్ ల అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండాఅన్నిపనులుఎప్పటికప్పుడుపూర్తిచేయాలన్నారు.నిబంధన ల ప్రకారం ఏ ఏ అధికారికి,ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది బలరాం హెచ్చరించారు.సింగరేణిని సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీగా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని,గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని విచారం వ్యక్తం చేశారు.ఈ ఏడాది ఇప్పటి వరకు ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలన్నారు.భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు.కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం 6లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు.ఈఏడాది4గనులుప్రారంభించాలన్నారు.ఈసమావేశంలోసంస్థడైరెక్టర్లుఎల్వీసూర్యనారాయణ,కె.వెంకటేశ్వర్లు,గౌతమ్ పొట్రు,ఎం.తిరుమలరావు,ఈడికోల్మూమెంట్బి.వెంకన్న,అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్,జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మార్కెటింగ్ టి.శ్రీనివాస్,వివిధ కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు ప్రత్యక్షంగానూ,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం

**విత్తనోత్పత్తి క్షేత్రాలు (కెఎన్ఎం 1638) క్షేత్ర సందర్శన**



**ధర్మారం నవంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్):**
నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనె నినాదంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రంలోని ప్రతి గ్రామములో ముగ్గురు రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ శాఖ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం రోజున పెద్దపల్లి జిల్లా,ధర్మారం మండలములోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,కరీంనగర్ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం,కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్త రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలు (కె ఎన్ ఎం 1638) మీద క్షేత్ర సందర్శన మరియు క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వనకాలంలో రైతులకు పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను పండిస్తున్న రైతుల నుండి ఆయా గ్రామాలలోని మిగతా రైతులందరూ కూడా ఈ విత్తనాన్ని తీసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. తదుపరి నాణ్యమైన విత్తన సాగు చేస్తున్న రైతులు అనుభవాలను తెలియపరుస్తూ,రాబోవు కాలంలో ఇతర రైతులకు కూడా వాళ్ళు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తదుపరి విత్తనోత్పత్తి క్షేత్రాలను మరియు చిరు సంచి దశలో ఉన్న వరి వంగడాల క్షేత్రాలను శాస్త్రవేత్తలు మరియు అధికారుల బృందం పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,కరీంనగర్, కోఆర్డినేటర్,శాస్త్రవేత్త,డాక్టర్. బి. హరిక్రిష్ణ, శాస్త్రవేత్త,డాక్టర్. కె. మదన్‌మోహన్‌రెడ్డి,డాక్టర్ఎం. రాజేంద్రప్రసాద్,శాస్త్రవేత్త, వ్యవసాయ విస్తరణ అధికారిని అఖిల, రైతులు పాల్గొన్నారు.

# పెద్దూరులో మీ కోసం కార్యక్రమం

**సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 6 (ప్రజా జ్యోతి ):**సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దురులో మీకోసం కార్యక్రమము గురువారం స్థానిక పోలీసులు నిర్వహించారు,హాజరైన ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, బెట్టింగ్ యాప్స్ ,మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించినారుఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ %ఖ% కృష్ణ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని ప్రజలను కోరారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.



# నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - దోసెలు వేస్తూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం**



**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్ సరదాగా దోసలు వేశారు. ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.

# నేడు కరీంనగర్ లో గవర్నర్ పర్యటన

**- కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్ క్రైం, నవంబర్ 06,ప్రజాజ్యోతి:**
నేడు కరీంనగర్ లో జరగబోయే గవర్నర్ పర్యటనకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు,యూనివర్సిటీ,కలెక్టరేట్ ప్రాంగణంలో జరగబోయే ప్రాంతాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపి మాట్లాడుతూ గవర్నర్ కాన్వాయి సురక్షితంగా,సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు బందోబస్తును సమర్థవంతంగా ఏర్పాటు చేశామన్నారు. యాంటీ సాబాటేజ్ తనిఖీలు కార్యక్రమ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి యాంటీ సాబాటేజ్ చెకింగ్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కీలకప్రాంతాలలోశాశ్వతలభద్రతాసిబ్బందినిమోహరించనున్నామని అన్నారు. భద్రతా వలయాన్ని పర్యవేక్షించేందుకు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా రోప్ పార్టీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు,కమీషనరేట్‌లోనిపోలీసుఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు

**- ఉపాధ్యాయుల స్వచ్ఛంధ రక్తదానం- అనాధ పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ**




**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం తో పాటు అనాధ పిల్లలకు పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎజీఎం ముద్రకొల రాజు మాట్లాడుతూశ్రీ చైతన్యకు మార్గదర్శక శక్తి, భావితరాలకు వెలుగునిచ్చిన చైతన్య స్ఫూర్తి ఝాన్సి లక్ష్మి భాయి అని కొనియాడారు. నాలుగు దశాబ్దాల శ్రీ చైతన్య ప్రస్థానంలో వారి అంకితభావం వెలకట్టలేనిదని, డాక్టర్ బి ఎస్ రావు సహధర్మచారినిగా ఒకవైపు, కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు విద్యారంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుంటూ శ్రీ చైతన్య విద్యార్థులకు జాతీయ స్థాయి విజయాలను అందించడంలో కీలక భూమిక పోషిస్తూ వస్తున్నారన్నారు. నిరాడంబరతకు విలువరూపం, విద్యారంగంలో వెలసిన సరస్వతి ముద్దుబిడ్డ అని అన్నారు. వేలాది మంది విద్యార్థులకు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా చేసి సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషించే విధంగా ఇచ్చిన ధైర్యం, చేసిన సాహసోపేత నిర్ణయాలు గొప్పవని పేర్కొన్నారు. శ్రీ చైతన్య ప్రిన్సిపల్ సుదేశ కుమారి మాట్లాడుతూ తెలంగాణలో విద్యాసంస్థల స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఇస్తూ ప్రతి పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులను నెంబర్ వన్ గా తీర్చిదిద్దారని తెలియజేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు సందర్భంగా వేములవాడలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో రక్తదాన శిబిరం ప్రారంభించారన్నారు. భవిష్యత్తులో కూడా శ్రీచైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఐఐటీయన్లుగా, డాక్టర్లుగా, లాయర్లుగా ఉన్నతాధికారుల తీర్చిదిద్దినటువంటి విద్యా సంస్థ శ్రీ చైతన్య విద్యాసంస్థలు అని, వారు తీసుకున్నటువంటి నిర్ణయాలు విద్యారంగంలోపెనుమార్పులు తీసుకొచ్చిందన్నారు. రోజురోజుకీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్థాయిలో ఉన్నప్పటికీ ఆ రకంగా విద్యార్థులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ భవిష్యత్ తరాలకు మనమే నాందిగా వ్యవహరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, బ్రాంచ్‌ప్రిన్సిపల్ సుదేశ్ కుమారి, డీన్ అంజయ్య, సి ఇంచార్జ్ అరుణ్ కుమార్, ప్రైమరీ ఇన్చార్జి రజిత, ప్రవళిక ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి హరీష యశస్విని,జోనల్ పిఈటి శ్రీకాంత్, సుధాకర్ , మారుతి, ఏవో సుదీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పిఈటిలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థి

**కరీంనగర్ టౌన్, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):** స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి సి. హెచ్ భువన రెడ్డి యస్. జి. యఫ్. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ తెలిపారు.ఇటీవల సిరిసిల్ల జిల్లా కొత్తపేట గ్రామంలో జరిగిన సిరిసిల్ల జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నాలుగు జిల్లాల 69వ యస్. జి. యఫ్. అండర్ 17 బాల బాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి విద్యార్థి సి. హెచ్ భువన రెడ్డి అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనది.రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, కొస్గి గ్రామం, మహబూబ్ నగర్ జిల్లాలో నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 69వ యస్. జి. యఫ్. బాల బాలికల రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననున్నది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే



విద్యార్థిని పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు,వి.యు.యం.ప్రసాద్,హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్ లు అభినందించారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కరీంనగర్ క్రైం, నవంబర్ 06,(ప్రజాజ్యోతి):** కడుపు నొప్పితో బాధపడుతూ



మానసిక వేదనతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు, సీఐ తెలిపిన వివరాల ప్రకారం మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన ముస్కు శివ (25) అనే వ్యక్తి మొగ్దుంపూర్ గ్రామ శివారులో ఈనెల 1న గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు,చుట్టుపక్కల వారు చూసి కరీంనగర్ లోనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు,చికిత్స పొందుతున్న ముస్కు శివ గురువారం మరణించారు,పోస్టుమార్టం నిమిత్తం మృతుడిని కరీంనగర్ లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించామని మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

**ముస్తాబాద్ పోచమ్మ యూత్ సభ్యులు**



**ముస్తాబాద్: నవంబర్ 6( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని గోపాలపల్లి గ్రామానికి చెందిన చింతల శ్వేత అనే అమ్మాయి వివాహానికి అండగా నిలిచారు, పోచమ్మ యూత్ సభ్యులు. ఎదునూరి భానుచందర్ సహకారంతో గురువారం రోజున వారి వంతుగా ఒక పట్టు చీర దాబీరెడ్డి రాజిరెడ్డి సహకారం తో వారి వంతుగా 50 కిలోల బియ్యం పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేశారు, ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ అమ్మాయి వివాహానికి అండగా ఉండాలని మా పోచమ్మ యూత్ తరఫున కోరారు.

# రాజన్న సన్నిధిలో వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం

**- భక్తులను అలరించిన భక్తి గీతాలు, భజనలు**

**వేములవాడ, నవంబర్ 06, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం 16వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో జీ



అశోక్,సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, గట్టు గౌతమ్, ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# 15 రోజులలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**సుల్తానాబాద్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి) :** 15 రోజులలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి నిర్మాణంలో ఉన్న మానసిక దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం పనులను, కేంద్రీయ డ్రగ్ స్టోర్ (కేంద్రీయ మందుల గిడ్డంగి కేంద్రం) లను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ లో నిర్మాణమవుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి 15 రోజులలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధాశ్రమ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల పాఠశాలలో అడ్మిషన్ కోసం 40 మంది పిల్లలు వచ్చిన నేపథ్యంలో తల్లితండ్రులతో సంప్రదిస్తూ రెగ్యులర్గా పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చూడాలని, పిల్లలకు అవసరమైన బోధన సామాగ్రి, ఆట వస్తువులు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం కేంద్రీయ డ్రగ్ స్టోర్ (కేంద్రీయ మందుల గిడ్డంగి) లను ఆకస్మికంగా పరిశీలించి వైద్య కళాశాల రామగుండం కు మందుల సరఫరా రెగ్యులర్ గా ఉండాలని తెలిపారు. డ్రగ్ స్టోర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఉన్న జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, స్టోర్ ఫార్మసి సిబ్బంది శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షుని సన్మానించిన భాజపా మండల అధ్యక్షుడు



**గంభీరావుపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల %ద%ఆరఎంపీఎంపీ డాక్టర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున డాక్టర్ సత్యనారాయణ ను భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు పత్తి స్వామి నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ నర్సింలు ఎల్లం రాజేష్ స్వామి రమేష్ దేవేందర్ నాయక్ రాజు నవీన్ సతీష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్



**సుల్తానాబాద్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి) :**
సుల్తానాబాద్ కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జడ్జి గణేష్ సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. మూడు సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులు స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎజిపి దూడం ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, వోడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, చీకటి సంతోష్, నర్సయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, స్నేహ, రామకృష్ణ పాల్గొన్నారు.

## సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం

**జగిత్యాల టౌన్, నవంబర్ 06,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణం నిజామాబాద్ రోడ్ లోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ప్రాణ ప్రతిష్ట జరిగిన శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రోజు సాయంత్రం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, కార్తీక దీపాలంకరణ, ఆలయ కార్యవర్గం, ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. విచ్చేసినటువంటి భక్తులందరికీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు,అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంసాని మహేష్, సుజాత, కోటగిరి శ్రవణ్ కుమార్, కళ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, శ్రీదేవి , భక్తులు మాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యతోనే మహిళల అభివృద్ధి

**ఎంపీడీఓ స్వరూప**

**కొడిమ్యాల,నవంబర్ 06,(ప్రజాజ్యోతి):**విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీఓ స్వరూప అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వయోజన విద్య అమలుపై సెర్ఫ్ అధ్యక్షురాలు పద్మ ఆధ్వర్యంలో విఓఏ లకు,గ్రామ సంఘం పాలకవర్గం సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవిద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికంగా,ప్రతి ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉంటారని పేర్కొన్నారు. శిక్షణ తీసుకున్న సభ్యులు గ్రామంలోని అందరికి అవగాహన కల్పించి చదువు నేర్పించాలని తెలిపారు. సిఆర్పీలు శిక్షణలో భాగంగా చదువుకుంటె సామజిక చైతన్యం పెరుగుతుంది,ఆరోగ్య పరిరక్షణ,ఆర్థిక స్వావలంభన,సమానత్వం,పిల్లల విద్యపై ప్రభావం,నాయకత్వం మార్పు,డిజిటల్ యుగంలో అనుసంధానం,గ్రామ సంఘాల పాత్ర తదితర అంశాలపై ఓరుగల్లు మహాసభ సీనియర్ సీఆర్పీలు అనిత,యండి కౌశజహాశిక్షణఇవ్వడంజరిగింది. ఈకార్యక్రమంలోయంఈఓశ్రీనివాస్,ఎపి యంమల్లేశం,సీసీలుశ్రీనివాస్,వీరకుమార్,కమలకుమారి,స్వరూప,అకౌం టెంట్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం

**- తల్లి కేసులో న్యాయం చెయ్యట్లేదు అంటూ వాదన**

**- నిందితులను తప్పించే ప్రయత్నం అందుకే ఈ నిర్ణయం**

**మల్యాల, నవంబర్ 6 ,ప్రజా జ్యోతి:**
పోలీస్ స్టేషన్ గేట్ గోడ ఎక్కి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఒక యువకుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన గురువారం మల్యాల పోలీస్ స్టేషన్ వద్ద చోటుచేసుకుంది. ఈ ఘటనతో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నుకపల్లి అర్బన్ కాలనీకి చెందిన ఎండి అఖిల్ గత కొన్ని రోజుల క్రితం తల్లి తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందగా తన తల్లి మృతి పట్ల అనుమానం ఉన్నట్లు అఖిల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసిన పోలీసులు ఒక వృద్ధుని నిందితుడిగా చూపిస్తూ తనను రిమైండ్ కు తరలించడానికి ఫిర్యాదుదారున్ని కోరినట్లు సమాచారం. తన తల్లి మృతికి కారణమైన నిందితులను అదుపులోకి తీసుకోలేదని పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ తన తల్లి కేసులో తనకు న్యాయం జరగట్లేదని ఈ అగ్రైత్యానికి పాల్పడినట్లు యువకుడు తెలిపాడు. అయితే అక్కడ ఉన్న కానిస్టేబుల్స్ స్థానికులు యువకుడి పై నీళ్లు చల్లి గోడ పైనుండి దింపి తనకు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు. తనకు న్యాయం జరగకపోతే ఎస్పీ ని కలుస్తానని ఎండి అఖిల్ తెలిపాడు. మల్యాల లో ఈ ఘటన పలు అనుమానాలకు తావిస్తుంది. ఇట్టి విషయంపై మల్యాల ఎస్ఐ ని ఫోన్ ద్వారా వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.




# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**బుగ్గారం , నవంబర్ 6:ప్రజాజ్యోతి..**
బుగ్గారం మండలం లోని గోపులాపూర్,యస్వంతరావుపేట్, బీర్సని గ్రామాలలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాలను ధర్మపురి మార్కెట్ కమిటి చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ మాట్లాడుతూ తేమ శాతం వచ్చిన వడ్లను ఎటువంటి కటింగ్ లేకుండా కొనాలని,ఎటువంటి సమస్యలు ఎదురైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు,రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ భూమేశ్వర్,ఏపీఎం రమాదేవి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శుభాష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ రావు,అధికారులు,మాజీ సర్పంచులురామారావు,సత్యనారాయణ రావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,బీర్పూరి తిరుపతి,కండ్లె మదన్,బండారిమహేష్,సమీద్,గైనిశ్రీను,ఐకేపీసిబ్బంది,రైతులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల నియోజకవర్గంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల నవంబర్ 06 ప్రజాజ్యోతి:**
కోరుట్ల నియోజకవర్గంలో వివిధ కారణాలవల్ల మరణించిన బాధిత కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు కోరుట్ల పట్టణానికి చెందిన ఎల్లుట్ల కృష్ణ ఇటీవల వినాయక విగ్రహాల వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈరోజు మరణించాక ఆసుపత్రికి వెళ్లి మృతదేహానికి నివాళు లర్పించి విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన విధంగా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు కోరుట్ల మండలంలోని జోగినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షురాలు దూలూరి గంగరాజు రాజేశం అత్త దూలూరి నర్సవ్వ అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన సాదుల శేఖర్ మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలో ఆపద్బంధు పథకం కింద ఆ కుటుంబానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఇదే గ్రామానికి చెందిన ఎలేటి రాజారెడ్డి మృతిచెందగా ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు నడికుడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మీసాల లక్ష్మి ఇటీవల మృతి చెందాక కుటుంబాన్ని అలాగే ఇటీవల మృతి చెందిన నోముల రాజలింగం కుటుంబాన్ని పరామర్శించారు వీరితో పాటు మండలంలోని బాల్కొండ పాతదామరాజు పల్లి గ్రామాలలో వివిధ కారణాల వల్ల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్, ఏలేటి మహిపాల్ రెడ్డి, తేలు రాజ్ కుమార్, పూతవని శంకర్, మాజీ సర్పంచ్ ద్దులూరి నర్సింలు, బిట్కు రాజు,ముద్దం రాజేందర్ రెడ్డి, ఎండి జమాల్,గడ్డం శ్రీధర్ రెడ్డి, సోమ నాగార్జున రెడ్డి, మిల్క రాజారెడ్డి, గోసంగి బసవప్ప, నారాయణ రెడ్డి, ఏనుగు రాజారెడ్డి, మైపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పేరుతో అంజన్న భక్తులపై భారం

- హుండీ ఆదాయం వున్న మరో ఆదాయంపై వెతుకులాట సరికాదు
- ఆదాయంపై కాకుండా వసతులపై దృష్టి సారించాలి-ఆలయ పర్యవేక్షణకు వినతి పత్రం
- బిజెపి పార్టీ మల్యాల మండల నాయకులు



**మల్యాల ,నవంబర్ 6, ప్రజా జ్యోతి:** కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆర్జిత సేవల ధరల పెంపును నిరసిస్తూ మల్యాల మండల బిజెపి పార్టీ నాయకులు ధరల పెంపు ఉపసంహరణకై ఆలయ పర్యవేక్షకుల కు ఆలయ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఆర్జిత సేవల ధరల పెంపు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ వినతి పత్రంలో కోరారు. కొండగట్టు అంజన్న క్షేత్రానికి మధ్య పేద తరగతి భక్తులు ఎక్కువగా వస్తుంటారని ,వారిపై ఆర్థిక భారాన్ని మోపవద్దని, మొదటగా భక్తులకు కొండగట్టులో మూత్రశాలలు మరియు వసతి గృహాలు ఏర్పాటు చేయాలని అందులో పేర్కొన్నారు. కోనేటిలో కనీసం వారానికి ఒకసారైనా నీటిని విడుదల చేసే ప్రయత్నం చేయాలి. కొండగట్టు అభివృద్ధికి మీరు చేసే ప్రతి పనికి మేము సహకరిస్తున్నాం. కాకపోతే హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఈ పని చేసిన ఉపేక్షించేది లేదని ధర నిర్ణయాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని లేకపోతే బిజెపి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని కొండగట్టు ఆలయ పర్యవేక్షకులు సునీల్ రావు , హరినాథ్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజులు మల్లేశం,మాజీ ఎంపీటీసీ సంఘని రవి,బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ ,బొట్ల ప్రసాద్,కోన శ్రీనివాస్,మల్లేశం యాదవ్, గౌతమ్, బండారి రాజు,నీలం రవి,నక్కా ఆనందం, రాఘువేంద్ర,జిల్లాల రమేష్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు, రిమాండ్

## నేరస్తుని వద్ద నుండి బంగారు, వెండి అభరణాలు రికవరీ




**ధర్మారం నవంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్):** కటికెనపల్లి గ్రామంలో బోనగిరి వెంకటేశం ఇంట్లో దొంగతనం జరిగిందని ధర్మారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కటికనపల్లి గ్రామానికి చెందిన గడమల్ల సదన్ కుమార్(19)సం. దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ చేశారు. నేరస్తుడి దగ్గర నుండి దొంగతనంనకు సంబంధించిన ఒక జత బంగారు మాటీలు బరువు అందాజా 1/4 తులం,ఒక బంగారు రింగు బరువు అందాజా 1/4 తులం, ఒక వెండి బ్రాస్లెట్ బరువు అందాజా 2 తులాలు,రెండు వెండి నడుము గొలుసులు బరువు అందాజా 4 తులాలు,ఒక జత వెండి పట్టీలు బరువు అందాజా 2 తులాలు,20 వెండి లక్ష్మి దేవి బిళ్ళలు బరువు అందాజా 2 తులాలు రికవరీ చేశారు.ఒక ల్యాప్ టాప్ ను అతని వద్ద నుండి సీజ్ చేసినట్లు ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.నేరస్తుడిని రిమాండ్ చేసినట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**వెంకటాపూర్ నవంబర్ 6(ప్రజా జ్యోతి):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో వెన్నెల గ్రామైక్య మహిళా సంఘం ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర,బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతుందని ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం చూసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలశాఖ బి.రాం పతి,తహశీల్దార్ గిరిబాబు ఆర్ఐ సుధాకర్,ఏఈఓ దయాన, ఏపీఎం ధర్మేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్య నారాయణ,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సేద సారంగం, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కట్టెకోళ్ల వెంకటేష్,గ్రామ కమిటి అధ్యక్షుడు కొండ తిరుపతి,మాజీ ఎంపిటిసి బానోత్ భాస్కర్,నక్క సదయ్య,నాయకులు వీరగాని సాంబయ్య,అజ్మీర హరీష్,తండ రమేష్,అంతటి రాము,ముడిగే రాజు కుమార్,ఎంబటి సదయ్య, సిసిలు శేరి ఐలయ్య,సమ్మక్క, వెన్నెల గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొత్తపెల్లి శ్రావణి, కొనుగోలు సెంటర్ ఇంచార్జి చిర్ర స్వర్ణ లత,సంఘ నాయకులు జాడి రమ,కుమ్మరి లత,వీరగాని రమా దేవి ,కందికొండ అన్నపూర్ణ,బుక్ కీపర్ రమేష్,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా

- జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం



**కోరుట్ల,నవంబర్ 6 ప్రజాజ్యోతి :** వేసవికాలంలోవినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో నూతనంగా విద్యుత్ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం అన్నారు. కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్ లో ఉన్న 33/11కేవీ సబ్ స్టేషన్ లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నూతన 8ఎంవీఏ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ ఇందుకు గాను ఏర్పాట్లు కొరకు విద్యుత్ శాఖ సుమారు రూపాయలు 95 లక్షలు వెచ్చించించిందని తెలిపారు. దీంతో రాబోయే వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో అంతరాయాలు లేని విద్యుత్ అందించడం సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూదన్, జగిత్యాల టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం, ఎంఆర్ టీ డివిజన్ ఇంజనీర్ గోపికృష్ణ, కోరుట్ల ఏడీఇ బిప్పరాతి రఘుపతి, ఏఇ సల్వాజి శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



**కరీంనగర్ క్రైం, నవంబర్ 06,ప్రజాజ్యోతి:** ఓ వ్యక్తి తన సెల్ ఫోన్ పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా కనుగొని గురువారం కరీంనగర్ రూరల్ పోలీసులు బాధితునికి అప్పగించారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కమటం సాయికుమార్ అనే వ్యక్తి తన ఒప్పో ఫోనును ఈనెల 5న మొగ్దుంపూర్ లో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు,ఆ ఫోను సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా జగిత్యాలలో ఉన్నట్లు కనుక్కొని రికవరీ చేసి బాధితునికి అప్పగించినట్లు తెలిపారు, ఫోనును రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ కీర్తన ను సిఐ అభినందించారు.

# మెరుగైన విద్య కోసం పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కిన విద్యార్థులు




**జమ్మికుంట, నవంబర్06 ( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ కళాశాలలో చదివితే ఉచిత ఇంజనీరింగ్ సీటు వస్తుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చేరితే విద్యార్థులకు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కే పరిస్థితి నెలకొన్న సంఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 10 రోజుల నుంచి ఎంపీసీ గ్రూపు విద్యార్థులకు లెక్చరర్ల మధ్య వచ్చిన విభేదాలతో విద్యార్థులను టార్గెట్ చేసి ఇబ్బంది పెడుతున్నారని తమకు మెరుగైన వైద్య అందించాలని విద్యార్థి సంఘ నాయకులతో వెళ్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు..ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గట్టు సాయి రాం, బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.